RNI: TEL TEL /2019/12836

# అభ్యుదయం

The Pride of Telugu national daily



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో నియోజక వర్గాల వారిగా విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263
ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ ఆదివారం 27- 9- 2026 సంపుటి : 6 సంచిక : 228 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00



## 400 మీటర్ల ఈవెంట్‌లో భారత్‌కు కాంస్యం

ఆసియా క్రీడలు-2026లో భారత అథ్లెట్ ప్రాచీ చౌదరి సత్తా చాటింది. మహిళల 400 మీటర్ల ఫైనల్లో 53.21 సెకన్లలో రేసును పూర్తి చేసి కాంస్య పతకాన్ని సాధించింది.

ఆసియా క్రీడలు: 400 మీటర్ల ఈవెంట్‌లో భారత్‌కు కాంస్యం

మిగతా 2లో

## రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖకు అరుదైన గౌరవం

- స్కోచ్ సిల్వర్ పురస్కారం' దక్కించుకున్న ఐడపీఆర్ శాఖ
- ఏపీ డిజిటల్ కార్పొరేషన్ లిమిటెడ్ కు గోల్డ్ స్కోచ్ అవార్డు
- మీడియా అక్రిడిటేషన్ ప్రక్రియలో అత్యంత పారదర్శకతతో రికార్డు
- డైరెక్టర్ విశ్వనాథన్ దిశానిర్దేశంలో అరుదైన మైలురాయి



## సహాయక, పునరుద్ధరణ చర్యలను వేగవంతం చేయాలి

- నష్టం అంచనాల్లో ఏ రైతుకూ అన్యాయం జరగకూడదు
- రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్య పునరుద్ధరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- ప్రజారోగ్య పరిస్థితిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి
- ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



2లో

## భరతమాత ముద్దు బిడ్డ

### మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి..



- ప్రధాని మోదీని కోరిన సీఎం రేవంత్ రెడ్డి
- కేంద్రానికి అభ్యంతరమెందుకో అర్థం కావట్లేదు
- దేశం గర్వించే రత్నాన్ని గుర్తించకపోవడం విషాదం
- ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో స్మారక పార్కు, విగ్రహావిష్కరణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- పార్కులో తెలంగాణ బిల్లుపై మన్మోహన్ చేసిన సంతకం నిక్షిప్తం
- వ్యవస్థలను పటిష్ఠం చేసిన మన్మోహన్ మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ ప్రశంసలు

హైదరాబాద్ సిటీ, **అభ్యుదయం**

తెలంగాణ రాష్ట్ర బిల్లుపై సంతకం చేసి తమ గౌరవాన్ని, ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని ప్రధాని మోదీనిసీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ దేశం ఎప్పటికీ గుర్తుపెట్టుకునే భరతమాత ముద్దు బిడ్డకు భారతరత్న ఇవ్వడానికి ఈ ప్రభుత్వానికి ఎందుకు అభ్యంతరమో అర్థం కావడం లేదన్నారు. హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని విప్రో జంక్షన్ వద్ద 2.9 ఎకరాల్లో మన్మోహన్ సింగ్ స్మారక పార్కును ఏర్పాటుచేశారు. శనివారం మన్మోహన్ జయంతి సందర్భంగా పార్కును సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. పార్కులో ఏర్పాటు చేసిన మన్మోహన్ విగ్రహాన్ని మంత్రులు శ్రీధర్‌బాబు, లక్ష్మణ్‌తో కలిసి సీఎం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా, సీఎం రేవంత్ మాట్లాడుతూ.. "దేశాన్ని ప్రపంచంలో మూడో

మిగతా 2లో

## నవంబర్ నాటికి బరాజ్‌లు సిద్ధం

నవంబర్ నుంచి పునరుద్ధరణ పనులు
సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్
ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష



హైదరాబాద్, **అభ్యుదయం**

కాళేశ్వరం బరాజ్‌లైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పునరుద్ధరణ పనులను నవంబర్ నాటికి చేపట్టాలని, వచ్చే వానకాలానికి ముందే ఆ పనులు పూర్తిచేయాలని సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో హైదరాబాద్ కుందన్‌బాగ్‌లోని క్యాంపు కార్యాలయంలో శనివారం ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం బరాజ్‌ల పునరుద్ధరణ పనుల పురోగతి గురించి శాఖ కార్యదర్శి శ్రీధర్, సహాయ కార్యదర్శి శ్రీనివాస్, ఈఎన్సీలు రమేశ్‌బాబు, శ్రీనివాస్, మధుసూదన్‌ను అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక అంశాలపై చర్చించారు.ప్రపంచ

- మిగతా 2లో పేజీలో

## పతమది పేదల ప్రభుత్వం

- మాది పేదల సంక్షేమ ప్రభుత్వం
- ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తం
- జనగామ సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



జనగామ,**అభ్యుదయం**

తమది పేదల ప్రభుత్వమని, వారి సంక్షేమమే ధ్యేయంగా పేదింటి ఆడబిడ్డ కుటుంబంలో చిరునవ్వులు చూడాలన్న తపనతో పూరిగుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తున్నదని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నా రు. శనివారం జనగామలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, భువనగిరి ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల అనంతరం ప్రెస్టన్ కళాశాల గ్రౌండ్‌లో

మిగతా 2లో

## తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ భద్రంగా ఉన్నారు

- దోపిడీ కాంగ్రెస్‌పై ఇనుగుర్తి నుంచే పోరుకు నాంది
- ఎన్నికల్లో చెప్పినట్టే పాత రోజులు తెచ్చిన రేవంత్
- యూరియా కోసం రైతులను లైన్లో నిలబెట్టిండు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం
- బీఆర్ఎస్‌లోకి ఇనుగుర్తి కాంగ్రెస్ నేతల చేరిక
- ప్రజల గుండెల్లో కేసీఆర్ భద్రం
- గణేశ్ ఉత్సవాల్లో ఆయన పాటలే నిదర్శనం: కేటీఆర్



హైదరాబాద్, **అభ్యుదయం** కేసీఆర్ ఆనవాళ్లను ఎవరూ ఎప్పటికీ చెరుపలేరని, తెలంగాణ ప్రజల గుండెల్లో ఆయన భద్రంగా ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాళేశ్వరం నిర్మించి కోదాడ, సూర్యాపేట దాకా సాగు నీరందించిన ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు.

ప్రజాతీర్పును గౌరవించి కాంగ్రెస్‌కు సమయం ఇవ్వాలని కేసీఆర్ చెప్పారని, మూడేండ్లు ఆయన కనిపించకపోయినా గల్లీగల్లీలో ఆయన పాటలు వినిపిస్తున్నాయని గుర్తుచేశారు .ప్రపంచ పటాలు పరిశీలించండి

మిగతా 2లో



## విద్యుత్తు ప్రైవేటీకరణకు కాంగ్రెస్ కుట్ర

- ప్రభుత్వానికి చేతగాకే ఉత్పత్తి బంద్
- లాభాల్లో ఉన్న ట్రాన్స్‌కో ఆస్తులను రేవంత్ దోస్తులకు కట్టబెట్టే యత్నం
- అవినీతి సొమ్ముకు ఆశపడి కేసీఆర్ తీర్చిదిద్దిన వ్యవస్థను నాశనం చేస్తున్నడు
- ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తాం
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే జీ జగదీశ్‌రెడ్డి

2లో

# ప్రకృతి పరవశం.. పర్యాటక ప్రకాశం

## మానుకోట ప్రగతికి పర్యాటక బాట

మహబూబాబాద్ పచ్చని వనాల పందిళ్లు, గలగలపారే జలపాతాలు, శతాబ్దాల చరిత్రను చాటే ఆలయాలు... వెరసి మహబూబాబాద్ ప్రకృతి ప్రసాదించిన రమణీయ దృశ్యకావ్యం. జిల్లా భౌగోళిక విస్తీర్ణంలో దాదాపు 49 శాతం అటవీ ప్రాంతమే ఆక్రమించినా, ఆ నిక్షిప్త సౌందర్యం ప్రపంచ పటంలో సముచిత స్థానం పొందిందా? పర్యావరణ సమతుల్యత చెడకుండా, స్థానిక యువతకు ఉపాధి కల్పించేలా పర్యాటకాన్ని పరుగులు పెట్టించడం ఎలా సాధ్యం?
ఈ ప్రశ్నలకు పరిష్కారం చూపుతూ జిల్లా యంత్రాంగం సరికొత్త కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. అంతర్జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా కంబాలపల్లి పెద్ద చెరువు ప్రాంగణంలో పర్యాటక ఉత్సవాలు అంబరాన్నంటాయి. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌కు స్థానికులు బోనాలు, బతుకమ్మలు, కోలాటాలతో ఘనస్వాగతం పలికారు. తొలుత పురాతన శివాలయంలో పూజలు చేసి, మొక్క నాటిన కలెక్టర్.. విద్యార్థుల పెయింటింగ్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కురవి వీరభద్రస్వామి, కందికొండ లక్ష్మీనరసింహస్వామి, భీముని పాదం, బయ్యారం పెద్ద చెరువు, ఏడు బావులు వంటి అద్భుత ప్రదేశాలు జిల్లా సొంతమన్నారు.



గోవా, ఈశాన్య రాష్ట్రాల ప్రజల తరహాలో స్థానికులు ప్రకృతి పర్యాటకాన్ని సొంతం చేసుకుని (ఓనర్‌షిప్) సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ రహిత పర్యాటకం: సందర్శనీయ స్థలాలను వ్యర్థాల రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి. యువ టూరిజం క్లబ్బులు: పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల్లో అవగాహన పెంచేలా ప్రత్యేక క్లబ్బులు ఏర్పాటు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, కళాకారులు, కవులు జిల్లా పర్యాటక విశేషాలను వెలుగులోకి తేవాలి. కల్చర్‌పై పుస్తకం రచించిన రమేశ్‌తో పాటు కళాకారులు, విద్యార్థులను కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పురుషోత్తం, డీఎఫ్‌వో వెంకటేశ్వర్లు,
నోడల్ అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, కమిషనర్ వినోద్ కుమార్, సర్పంచ్ వసంత తదితరులు పాల్గొన్నారు.

# సర్‌పై సవాలక్ష సందేహాలు.. సమగ్ర సమాధానమిచ్చిన ఈసీ



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) విధానంపై కమిషన్‌లో అంతర్గత భిన్నాభిప్రాయాలు ఉన్నాయన్న ప్రచారం, విపక్షాల విమర్శల వేళ కేంద్ర ఎన్నికల సంఘం తీసుకున్న తాజా నిర్ణయమేంటి? నోటీసులు అందుకున్న సామాన్య పౌరుడు ఆఫీసుల చుట్టూ తిరగాల్సిందేనా? ఈ ప్రశ్నలకు తెరదించుతూ ఈసీ ఉన్నత స్థాయి భేటీలో కీలక స్పష్టతనిచ్చింది. నిర్వాచన్ సదన్‌లో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ అధ్యక్షతన, ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషీలతో అత్యవసర సమావేశం నిర్వహించారు. సందిగ్ధతలకు ఫుల్‌స్టాప్ పెడుతూ మార్గదర్శకాలను వెల్లడించారు. ఓటర్ల వివరాల్లో అన్‌మ్యాప్డ్ లేదా ఇతర వ్యత్యాసాలు ఉన్నాయని నోటీసులు అందుకున్న పౌరులు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (జు=ూ) వద్ద విచారణకు స్వయంగా హాజరుకావాల్సిన పనిలేదు. బూత్ లెవెల్ ఆఫీసర్లే (దీూ) స్వయంగా ఓటర్ల ఇళ్లకు వెళ్లి డాక్యుమెంట్లు సేకరించి, పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తారు. కేవలం అసాధారణ కేసుల్లోనే ఆన్‌లైన్ లేదా ప్రతినిధి ద్వారా విచారణ ఉంటుంది. ఫారం-6 లో సవరించిన నిబంధనలను గతంలోనే సుప్రీంకోర్టు సమర్థించిందని, ఎసినెట్ (జుజ×చీజు) ద్వారా పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని ఈసీ కుండబద్దలు కొట్టింది.

# ఏయూ మాజీ వీసీ జీఎస్ఎన్ రాజుకు అరుదైన గౌరవం..

## జాతీయ స్థాయి పురస్కారం



విశాఖపట్నం (తెలుగు ప్రభ): ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజినీర్స్ సంస్థ ఏయూ మాజీ వీసీ, సెంచూరియన్ యూనివర్శిటీ ఛాన్సరల్ ఆచార్య జీఎసఎన్‌రాజుకు లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డును ప్రదానం చేసింది. కోల్‌కతాలో జరిగిన ఒక కార్యక్రమంలో భాగంగా ప్రసార భారతి మాజీ సీఈవో, సెంట్రల్ బోర్డు ఫిల్మ్ సర్టిఫికేషన్ చైర్మన్ పద్మశ్రీ వెంపటి శేషు శేఖర్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా జీఎసఎన్ రాజు అన్నారు. 2011 నుంచి ఇప్పటి వరకు ఈ అవార్డును 23మందికి అందజేయగా, రాజు 24వ వ్యక్తి అని, ఏయూ వీసీగా పని చేసిన సమయంలో ఆయన సేవలకు కల్నల్ అనే బిరుదు కూడా లభించిందని వక్తలు కొనియాడారు. ఏయూకు రాజు ఎంతో గుర్తింపు తీసుకు వచ్చారు. రాజు ఇప్పటి వరకు 65మందికి పైగా పరిశోధకులకు గైడ్‌గా వ్యవహరించారు. వివిధ అంశాలపై రాజు రాసిన 531 పేపర్లు వివిధ జాతీయ, అంతర్జాతీయ పత్రికల్లో ప్రచురణకు నోచుకున్నాయి. చంద్రబాబు నుంచీ పురస్కారం : గతంలో ఆచార్య జీఎస్ఎన్ రాజు అప్పటి సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఉత్తమ అధ్యాపక అవార్డును అందుకున్నారని డాక్టర్ బొండా రామకృష్ణ గుర్తు చేశారు స్వచ్ఛ విశాఖతో పాటు టైమ్స్ ఆఫ్ ఇండియాకూ ఆయన బ్రాండ్ అంబాసిడర్‌గా పని చేశారని కొనియాడారు. 2007లో సర్వేపల్లి రాధాకృష్ణన్ బెస్ట్ అకాడమిషియన్ అవార్డు అందుకున్నారని, డిఫెన్స్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్డీవో)కు చెందిన పలు ప్రాజెక్టుల్ని విజయవంతంగా పూర్తి చేశారని, 2025లో ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ టెక్నాలజీ ఎడ్యుకేషన్ అవార్డును అందుకున్నారని పేర్కొన్నారు. సెంచూరియన్ యూనివర్శిటీ వీసీగా ఆరేళ్లు, ఛాన్సలర్‌గా మూడేళ్లు పని చేసి ఆ సంస్థ అభ్యున్నతికి విశేష కృషి చేశారన్నారు. ప్రస్తుతం శ్రీనివాస ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు సీఈవోగా వ్యవహరిస్తున్నారని ఆచార్య బొండా రామకృష్ణ ఒక ప్రకటనలో గుర్తు చేశారు.

## టీజీటెట్ ఇన్-సర్వీస్ టీచర్స్-2026 ఫలితాలు విడుదల



హైదరాబాద్ : తెలంగాణ టీజీటెట్ -2026 ఫలితాలువిడుదలయ్యాయి. అధికారిక వెబ్‌సైట్ https://schooledu.telan gana.gov.in లో టెట్ ఫలితాలు అందుబాటులో ఉన్నాయని విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ వెల్లడించారు. మీసేవ కేంద్రాల నుంచి కూడా మార్కుల వివరాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. సెప్టెంబర్ 8, 9 తేదీల్లో కంప్యూటర్ ఆధారిత (జదీ) పద్ధతిలో టెట్ పరీక్షలు జరిగాయని,
ఈ పరీక్షల్లో మొత్తం 24,986 మంది దరఖాస్తు చేసుకోగా, 22,477 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయినట్లు వివరించారు. పరీక్షల్లో 15,749 మంది అర్హత సాధించారని తెలిపారు. పేపర్-1లో 68.76 శాతం మంది అభ్యర్థులు, పేపర్-2 మ్యాథ్స్, సైన్స్ లో 73.60 శాతం మంది, పేపర్-2 సోషల్ లో 67శాతం మంది అర్హత సాధించారని పేర్కొన్నారు.

# నవంబర్‌లో మొదలు..

## 2027 నాటికి పూర్తి: కాళేశ్వరంపై పక్కా ప్లాన్



తెలుగునాట తీవ్ర సంచలనం రేపిన కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల భవితవ్యంపై నెలకొన్న నీలినీడలు ఎట్టకేలకు తొలగిపోనున్నాయా? కుంగిన మేడిగడ్డ, పగుళ్లు తేలిన అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు శాశ్వత రక్షణ లభించేదెలా? అన్న ప్రశ్నలకు ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో బదులిచ్చింది. నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో జలసౌధలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కాళేశ్వరం పునర్నిర్మాణ ప్రణాళికను దశలవారీగా ఆయన వివరించారు. నవంబర్ రెండోవారంలో శ్రీకారం: నిపుణుల మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ, నవంబర్ రెండో వారం నుంచే మూడు బ్యారేజీల పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన పట్టాలెక్కించనున్నారు. 2027 వర్షాకాలమే లక్ష్యం: రికార్డు సమయంలో అంటే 2027 వానాకాలం ప్రారంభానికి ముందే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మరమ్మతులను సంపూర్ణంగా పూర్తిచేసి ఆయకట్టుకు నీరందించేలా కసరత్తు చేస్తున్నారు. అక్టోబర్ 5న సాంకేతిక నివేదిక: కేంద్ర జల సంఘం (జఔజ) సాంకేతిక పర్యవేక్షణ కమిటీకి అక్టోబర్ 5న డిజైన్లు సమర్పించనున్నారు. కేంద్రం నుంచి లాంఛనప్రాయ అనుమతులు రాగానే పనులు పరుగులు తీస్తాయి. నాణ్యతలోనే ప్రాధాన్యం: జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (చీణూూ) సూచనల మేరకే పునరుద్ధరణ చేపట్టనున్నారు. నాణ్యత, భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని మంత్రి స్పష్టం చేశారు. అత్యాధునిక సాంకేతికతతో పటిష్ఠమైన రక్షణ గోడలు నిర్మించి, అన్నదాతల ఆశలను వమ్ము చేయకుండా ప్రాజెక్టును కాపాడటమే తమ లక్ష్యమని ప్రభుత్వం వెల్లడించింది. దెబ్బతిన్న నిర్మాణాలకు పకడ్బందీ భరోసా దక్కుతుండటంతో ప్రాజెక్టు ఆయకట్టు రైతుల్లో సరికొత్త ఆశలు చిగురిస్తున్నాయి.

## ఎన్టీఆర్ భావజాల వ్యాప్తిలో అట్లూరి అశ్విన్ పాత్ర చిరస్మరణీయం: టీడీ జనార్దన్

సూర్య ఆంధ్రప్రదేశ్ డెస్క్: తెలుగు చలనచిత్ర పరిశ్రమ మహోన్నత వ్యక్తి, తెలుగు రాష్ట్రాల ఆరాధ్య దైవమైన నందమూరి తారకరామారావు ఆశయాలు మరియు భావజాలాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరించడంలో ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఉపాధ్యక్షులు అట్లూరి అశ్విన్ అందించిన సేవలు అనన్యసామాన్యమని ఆ కమిటీ చైర్మన్ టి.డి. జనార్దన్ ప్రశంసించారు. హైదరాబాద్‌లో శుక్రవారం అట్లూరి అశ్విన్ జన్మదిన వేడుకలను ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ అత్యంత ఘనంగా నిర్వహించింది. ఈ వేడుకల్లో భాగంగా అశ్విన్ చేత కేక్ కట్ చేయించి, కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కమిటీ ద్వారా విదేశాలలో ఉన్న ఎన్టీఆర్ అభిమానులను ఏకం చేయడంలో అశ్విన్ కీలక పాత్ర పోషించారని జనార్దన్ కొనియాడారు. అమెరికాలో స్థిరపడినప్పటికీ విదేశాల్లోని ఎన్టీఆర్ అభిమానులను సమన్వయం చేస్తూ వివిధ దేశాలలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడంలో అట్లూరి అశ్విన్ ఎంతగానో శ్రమించారని కమిటీ సలహాదారు, ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ గుర్తుచేసుకున్నారు. తాము విదేశాలలో పర్యటించిన సమయంలో అశ్విన్ తమకు అండగా నిలిచి పర్యటనలను విజయవంతం చేయడంలో సహకరించారని తెలిపారు. ఎన్టీఆర్ అన్నగారితో పాటు చంద్రబాబు నాయుడుపై కూడా అశ్విన్ చూపించే అభిమానం ఎంతో నిబద్ధతతో కూడుకున్నదని, నేటి తరానికి ఎన్టీఆర్ ఆశయాలను గుర్తుచేయడంలో ఆయన చేస్తున్న కృషి తెలుగు దేశం పార్టీకి ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా నిలుస్తుందని రామకృష్ణ ప్రశంసించారు. మరో ఉపాధ్యక్షుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అట్లూరి అశ్విన్ ఎంతో కమిట్‌మెంట్ ఉన్న వ్యక్తి అని, కమిటీ కార్యకలాపాలలో ఎప్పుడూ క్రియాశీలకంగా వ్యవహరిస్తారని తెలిపారు. తన పుట్టినరోజు సందర్భంగా ఉదయమే తిరుమలలో శ్రీవేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నానని, సాయంత్రం కమిటీ సభ్యుల మధ్య ఇలా జన్మదినం జరుపుకోవడం తన జీవితంలో మరువలేని మధురమైన అనుభవమని అట్లూరి అశ్విన్ భావోద్వేగంతో పేర్కొన్నారు. చైర్మన్ జనార్దన్ ఏ లక్ష్యంతో ఈ కమిటీని ప్రారంభించారో ఆ ఉద్దేశం పూర్తిగా నెరవేరిందని తాను భావిస్తున్నానని, ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ భగీరథ, కళారత్న బిక్కి కృష్ణ, జల్ది విద్యాధర్, రాంబాబు, ప్రకాశం, హను, సాయి జ్యోతి తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## పూరిగుడిసెలు లేని రాష్ట్రంగా తెలంగాణ

### రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విడతల వారీగా ప్రతి అర్హ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు



పేదవాడి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, పేదింటి ఆడబిడ్డ కుటుంబంలో చిరునవ్వు చూడాలన్న తపనతో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం, జిల్లాకేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా గల ప్రెస్టన్ కళాశాల గ్రౌండ్ లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, జనగామ మున్సిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్, జనగామ మున్సిపల్ వైస్ ఛైర్మన్ బూష పర్వతాలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్, జనగామ, బనుక శివరాజ్ యాదవ్, డీసీసీ అధ్యక్షురాలు, జనగామ ఎల్. ధన్వంతి నాయక్, వైటీడీఏ సభ్యులు ఎల్. లక్ష్మీనారాయణ నాయక్ లతో కలిసి ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి హాజరై, తెలంగాణ రాష్ట్ర గీతావళిని ఆలపించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకపోయినా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని పేదల గుమ్మానికి చేర్చే బాధ్యతతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. అదనంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త తెల్ల రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలను అమలు చేశామని తెలిపారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు హాస్టళ్లలో డైట్ ఛార్జీలను 40 శాతం పెంచడంతో పాటు కాస్మోటిక్ ఛార్జీలను గణనీయంగా పెంచామని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ స్థాయి ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థలను నిర్మిస్తున్నామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. లబ్ధిదారులు నిర్మాణ పనులు చేసిన దశలను బట్టి ప్రతి సోమవారం వారి ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేస్తున్నామని చెప్పారు. రెండో విడతలో 2.50 లక్షల ఇళ్లు మంజూరు చేశామని, ప్రతి నియోజకవర్గానికి మరో 2,000 ఇళ్లు కేటాయించామని తెలిపారు. రాష్ట్రంలో పూరిగుడిసెలు లేకుండా చేయాలనే లక్ష్యంతో ముందుగా పూరిళ్లలో నివసిస్తున్న కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు. జనగామ నియోజకవర్గంలో గుర్తించిన 500 పూరిళ్ల కుటుంబాలకు ఈ వేదికపై నుంచే రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు.

# యూపీఐ ఛార్జీలను ఉపసంహరించాలి

**● క్యాష్‌లెస్ పేరుతో ప్రజలపై భారం మోపొద్దు**

**● కంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఏఐవైఎఫ్ డిమాండ్**

**● హనుమకొండలో సంతకాల సేకరణ కార్యక్రమం**





హనుమకొండ, సెప్టెంబర్ 26
దేశంలో సామాన్య ప్రజలు, యువత, విద్యార్థులు, కార్మికులు, చిన్న వ్యాపారుల రోజువారీ జీవితంలో భాగమైన యూపీఐ చెల్లింపులపై కొత్త వ్యాపారి రుసుము విధానాన్ని కేంద్ర ప్రభుత్వం పునఃసమీక్షించాలని ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించిన అనంతరం రుసుముల పేరుతో ప్రజలపై ఆర్థిక భారం మోపడం సరికాదని ఏఐవైఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ఎన్.ఏ. స్టాలిన్, జిల్లా అధ్యక్షుడు నోముల కిశోర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం యూపీఐ ఛార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం హనుమకొండ జిల్లా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో హనుమకొండ చౌరస్తాలోని బి.ఆర్. భగవాన్ దాస్ విగ్రహం వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.ఏ. స్టాలిన్ మాట్లాడుతూ.. ప్రజలు నగదు లావాదేవీలకు స్వస్తి పలికి డిజిటల్ చెల్లింపుల వైపు వెళ్లాలని కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేసిందన్నారు. యూపీఐ ద్వారా చెల్లింపులు చేయడంపై ఎటువంటి ఛార్జీలు ఉండవని గతంలో కేంద్రం చెప్పిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రుసుముల విధానం తీసుకురావడం వల్ల చిన్న వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్న యువతపై భారం పడే అవకాశం ఉందని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విధానం ప్రకారం రూ.2,000కు మించిన కొన్ని వ్యక్తి-వ్యాపారి లావాదేవీలపై 0.4 శాతం వరకు వ్యాపారి రుసుము వర్తిస్తుందని, రూ.75,000 లేదా అంతకంటే ఎక్కువ లావాదేవీలపై ఒక్కో లావాదేవీకి గరిష్ఠంగా రూ.300 వరకు రుసుము ఉండే విధానం గురించి ప్రభుత్వం పేర్కొంటోందని స్టాలిన్ తెలిపారు. వ్యక్తి-వ్యక్తి లావాదేవీలు, రూ.2,000 వరకు ఉన్న వ్యాపారి లావాదేవీలు ఉచితంగానే కొనసాగుతాయని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, కొత్త రుసుము విధానం వల్ల చిన్న వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్న వర్గాలపై పడే ప్రభావంపై స్పష్టత, పారదర్శకత అవసరమని అన్నారు. ప్రభుత్వం పేర్కొంటున్న గణాంకాల ప్రకారం మొత్తం వ్యాపారి లావాదేవీల్లో సుమారు 96 శాతం ఈ విధానం వల్ల ప్రభావితం కావని చెబుతున్నప్పటికీ, మిగిలిన లావాదేవీలపై రుసుము విధించే అంశాన్ని ప్రజా ప్రయోజనాల కోణంలో సమీక్షించాలని స్టాలిన్ కోరారు. గత కొన్నేళ్లుగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పెరిగిందని ఆయన విమర్శించారు. ఇప్పుడు డిజిటల్ చెల్లింపులపై కూడా రుసుములు విధించే విధానాన్ని తీసుకురావడం వల్ల ప్రజలపై అదనపు భారం పడే అవకాశం ఉందని అన్నారు.

**ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా డిజిటల్ చెల్లింపులు ఉండాలి**

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు నోముల కిశోర్ మాట్లాడుతూ ప్రజల డిజిటల్ చెల్లింపులు ప్రజల ప్రయోజనాల కోసమే ఉండాలని అన్నారు. రుసుముల భారానికి వ్యతిరేకంగా పారదర్శకమైన, అందరికీ అందుబాటులో ఉండే డిజిటల్ చెల్లింపు వ్యవస్థ కోసం ప్రజా చర్చను ముందుకు తీసుకెళ్లాలని ఏఐవైఎఫ్ పిలుపునిస్తోందన్నారు.
యూపీఐపై ప్రతిపాదిత కొత్త వ్యాపారి రుసుము విధానాన్ని కేంద్ర ప్రభుత్వం పునఃసమీక్షించి ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజా ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ జిల్లా నాయకులు కంచెర్ల కుమారస్వామి, రాష్ట్ర సమితి సభ్యురాలు తాటికంటి మమత, హనుమకొండ జిల్లా ఆఫీస్ బేరర్స్ గుగులోత్ సురేష్, పసునూరి సునీల్, పల్లకొండ శ్రీకాంత్, పెనుకుల మధు, నాయకులు జెట్టి కృష్ణ, ఈర్ల లావణ్య, అల్లం శివ, శ్వేత, కావ్య, తురుక శోభన్, రంజిత్, విజయ్, అరవింద్, కుమార్, రాజు, వెన్నల, కృష్ణవేణి, సరిత తదితరులు పాల్గొన్నారు.

# 30 లోపు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులు పూర్తి చేయాలి..



నిజామాబాద్ సెప్టెంబర్ 26 : రెండు పడక గదుల ఇళ్ళ కేటాయింపులను ఈ నెల 30 లోపు పూర్తి చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. నగరం సహా ఆర్మూర్,బోధన్, రుద్రూర్,మోర్తాడ్, బాల్కొండలలో అర్హులైన లబ్దిబారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపుల ప్రక్రియ పూర్తి కావాలన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ పంపిణీ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన చోట లబ్దిదారులకు కేటాయింపులు జరుపుతున్నామని,ఇదే తరహాలో మిగతా చోట్ల కూడా నెలాఖరు లోగా కేటాయింపులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన లబ్దిదారుల జాబితాను సమగ్ర పరిశీలన జరపాలని,ఆ జాబితా ఆధారంగా డ్రా పద్ధతిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కేటాయించాలన్నారు. జాబితాలో అనర్హులు ఉంటే వారి పేర్లను తొలగిస్తూ, అనర్హతకు గల కారణాలను స్పష్టంగా పేర్కొనాలని సూచించారు.ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటించాలని,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ,దివ్యాంగులు తదితర కేటగిరీల వారీగా నిర్దేశించిన రిజర్వేషన్ల మేరకు రెండు పడక గదుల ఇళ్ళ కేటాయింపులు జరిగేలా చూడాలన్నారు. ఎలాంటి తప్పిదాలు, అనుమానాలకు తావులేకుండా పూర్తి పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపులు జరపాలన్నారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ నెలాఖరు లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో,అదనపు కలెక్టర్ వి.భుజంగరావు,ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, హౌసింగ్ ఇంచార్జి పీ.డీ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,జెడ్పీ సీఈఓ సాయాగౌడ్,డీఆర్డీఓ సాయన్న, హౌసింగ్ ఏ.ఈ నివర్తి, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# గౌరవెల్లి ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

**పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి**

**అధికారులను ఆదేశించిన హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

హనుమకొండ, సెప్టెంబర్ 26 :లి గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గౌరవెల్లి ప్రాజెక్టు భూసేకరణ పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన మేజర్ 2ఎల్ కెనాల్ భూసేకరణలో భాగంగా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో తెలంగాణ ప్రభుత్వ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ (ం+××జ)కు చెందిన భూమిని ప్రాజెక్టు అవసరాల కోసం సేకరించే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణకు సంబంధించిన అంశాలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని, ప్రక్రియలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రాజెక్టుకు సంబంధించిన మిగిలిన పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్డీవో, భూసేకరణ అధికారి



వెంకటేష్, భీమదేవరపల్లి మండల తహసీల్దార్ రాజేష్, భూసేకరణ సెక్షన్ సూపరింటెం డెంట్ జగత్‌సింగ్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ స్వామి, ఇరిగేషన్ ఈఈ రాములు, డీఈ చైతన్య, నంద తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకు కృషి చేయాలి..

నిజామాబాద్ సెప్టెంబర్ 26 : తెలంగాణ సాయుధ పోరాట





యోధురాలు,వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకు అంకిత భావంతో కృషి చేయాలని ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,అదనపు కలెక్టర్ భుజంగరావు పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని,వినాయక్ నగర్ హనుమాన్ జంక్షన్ వద్ద గల చాకలి ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్సీ,అదనపు కలెక్టర్, ఇతర జిల్లా శాఖల అధికారులు, వివిద కుల సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ జయంతి సభ జరిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేశారని గుర్తు చేశారు. హక్కుల కోసం రాజీలేని పోరాటం చేసి స్ఫూర్తిని నింపారని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో,జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి.శాఖ అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు,రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కర పనులకు అత్యంత ప్రాధాన్యత

**మార్చి నెలాఖరు నాటికి అన్ని పనులు పూర్తి చేసేలా కార్యాచరణ**

**కందకుర్తి, యంచ వద్ద ప్రారంభమైన పుష్కర ఏర్పాట్లు**

**భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు: కలెక్టర్ భవేష్ మిశ్రా**





నిజామాబాద్, సెప్టెంబర్ 26 గోదావరి పుష్కర పనులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, భక్తులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. ఇప్పటికే కందకుర్తి, యంచ వద్ద భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు వీలుగా వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు వెల్లడించారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. గోదావరి పుష్కరాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని సంకల్పించిన నేపథ్యంలో పుష్కర ఘాట్ల వద్ద విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. గడువు సమీపిస్తున్నందున పనులను వేగవంతం చేసి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలోని కందకుర్తి పుష్కర క్షేత్రంతో పాటు బాసరకు సమీపంలోని యంచ వద్ద దేవాదాయ, నీటిపారుదల, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు పూర్తయ్యాయని తెలిపారు. కందకుర్తి వద్ద గోదావరిలో ప్రస్తుతం నీటి ప్రవాహం ఉన్నందున కొత్త పుష్కర ఘాట్ నిర్మాణానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉందన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో ప్రస్తుతం సుమారు 46 టీఎంసీల నీటి నిల్వ ఉందని, నీటి నిల్వలు 20 నుంచి 25 టీఎంసీల స్థాయికి చేరుకున్న తర్వాత పుష్కర ఘాట్ నిర్మాణ పనులు చేపట్టేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని వివరించారు. మిగిలిన అభివృద్ధి పనులను ఎలాంటి జాప్యం లేకుండా చేపట్టి, నిర్దేశించిన మైలురాళ్లకు అనుగుణంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మార్చి నెలాఖరు నాటికి అన్ని పనులు పూర్తయ్యేలా స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. కందకుర్తి, యంచతో పాటు జిల్లాలోని గోదావరి పరీవాహక ప్రాంతాలైన తుంగిని, పోచంపాడ్, తడ్‌పాకల్ తదితర పుష్కర క్షేత్రాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. భక్తులతో పాటు వీఐపీలు, వీవీఐపీల రాకను దృష్టిలో ఉంచుకుని వాహనాల పార్కింగ్, రహదారి సౌకర్యం, అత్యవసర నిష్క్రమణ మార్గాలు తదితర వసతులను అందుబాటులో ఉంచేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.
పుష్కర ఘాట్లకు చేరుకునే అప్రోచ్ రోడ్ల నిర్మాణం, ఘాట్ల మరమ్మతులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన పనులను ప్రాధాన్యతాక్రమంలో చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు కలెక్టర్ వివరించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పుష్కర ఏర్పాట్లను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఆర్వో గీత, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈవో సాయాగౌడ్, డీఆర్డీవో సాయన్న, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, నీటిపారుదల, దేవాదాయ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.




# షాట్‌పుట్‌లో హ్యాట్రిక్ గోల్డ్ మిస్..

## అథ్లెటిక్స్ ఫైనల్లో గుల్వీర్, అనిమేశ్..!

పద్దెనిమిదో ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు పతక వేటలో దూసుకెళ్తున్నారు. షాట్‌పుటర్ తేజింజర్‌పాల్ సింగ్ తూర్ పసిడి పోరులో హ్యాట్రిక్ కొట్టలేకపోయాడు. వరసగా రెండు సార్లు గోల్డ్ మెడల్ ఒడిసిపట్టిన అతడు.. ఈసారి వెండిని ముద్దాడాడు. 10 వేల మీటర్లలో సిల్వర్ మెడల్ అందుకున్న గుల్వీర్ సింగ్1,500 మీటర్లలోనూ ఫైనల్ చేరాడు. అనిమేశ్ కుజూర్ సైతం 200 మీటర్ల పరుగులో సత్తా చాటాడు.జపాన్‌లోని నగోయలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత అథ్లెటిక్స్ జోరు చూపిస్తున్నారు. మిక్స్‌డ్ రీలే, మారథాన్ పరుగులో పతకాలు కొల్లగొట్టిన అథ్లెట్లు.. షాట్‌పుట్, స్ప్రింట్స్‌లోనూ మెరిశారు. షాట్‌పుట్‌లో వరసగా రెండుసార్లు గోల్డ్ మెడల్ కొల్లగొట్టిన తజిందర్ పాల్ తూర్ ఈసారి మాత్రం వెండి పతకంతోనే సరిపెట్టుకున్నాడు. ఫైనల్లో ఇనుప గుండును 20.64 మీటర్ల దూరం విసిరి అత్యుత్తమ ప్రదర్శన చేశాడు. కానీ, తజిందర్‌కు షాకిస్తూ మొహమ్మద్రెజా తయబిసే(ఇరాన్)..20.81 మీటర్ల దూరంతో అగ్రస్థానంలో నిలిచాడు.

ఫైనల్లో ముగ్గురు

పురుషుల ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో ముగ్గురు అథ్లెట్లు ఫైనల్ చేరారు. 200 మీటర్లలో అనిమేశ్ కుజూర్ అంచనాలు అందుకుంకున్నాడు. నిన్న 100 మీటర్ల పరుగులో తేలిపోయిన అతడు.. శనివారం పట్టుదలతో పరుగు తీసి ఆశలు రేపాడు. ఇక 1,500 మీటర్లలో గుల్వీర్ సింగ్ పసిడి పోరుకు అర్హత సాధించాడు. ఇప్పటికే పది వేల మీటర్లలో రజతంతో మెరిసిన గుల్వీర్.. శనివారం పదిహేను వందల మీటర్లలో 3:45.82 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకొని ఫైనల్ బెర్తు పట్టేశాడు.

# నాకు ఇదే చివరి వరల్డ్‌కప్..

### ఆ విషయాన్ని అసలు పట్టించుకోను..




భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్‌లో ఆడడంపై ఎవరికీ సందేహాలు లేవు. ఫామ్, ఫిట్‌నెస్ రీత్యా పటిష్టంగా ఉన్న విరాట్ మరోసారి భారత జట్టు విజయాల్లో కీలకం అవుతాడని మాజీ ఆటగాళ్లు, అభిమానులు విశ్వసిస్తన్నారు. కెరీర్లో చివరి ప్రపంచకప్ ఆడబోతున్న మాజీ సారథి కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నాడు. శంలో వెస్టిండీస్‌తో మూడు వన్డేల సిరీస్‌పై దృష్టి సారించిన కోహ్లీ మెగా టోర్నీకి తాను సదా సిద్ధంగా ఉన్నానని అన్నాడు. తిరువనంతపురంలో తొలి మ్యాచ్‌కు ముందు కోహ్లీ మాట్లాడుతూ తన సన్నద్ధతపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'దేశం తరుఫున నేను ఆడబోతున్న చివరి వరల్డ్‌కప్ ఇదే. ఇంతకంటే ప్రేరణ ఇంకేం కావాలి' అని వెల్లడించాడీ రన్ మెషీన్.కెరీర్ చరమాంకంలో ఉన్న విరాట్ కోహ్లీ మరో ప్రపంచకప్ లక్ష్యంగా సాగుతున్నాడు. వన్డేల్లో గొప్పగా ఆడుతున్న విరాట్ 2027 వరల్డ్‌కప్‌లో చెలరేగిపోవాలని భావిస్తున్నాడు. మెగా టోర్నీకి సన్నాహకంగా వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌లో ఆడుతున్న కోహ్లీ తనకు ఇదే చివరి వరల్డ్‌కప్ అని పేర్కొన్నాడు.'నేను భారత జట్టు తరఫున ఆడనున్న చివరి వరల్డ్‌కప్. ఇంతకంటే ప్రేరణ ఇంకేం కావాలి. ఇంకా చెప్పాలంటే వరల్డ్‌కప్ గెలుపొందడమే మా టార్గెట్. అయితే.. మెగా టోర్నీలో ఎంత వరకు వెళ్లినా సరే. అందుకు నేను సిద్ధంగా ఉన్నా' అని విరాట్ తెలిపాడు. కెరీర్లో చివరి వరల్డ్ కప్ ఆడుతున్నందున ఒత్తిడి, అంచనాలు ఉండడం సహజమేనని అంగీకరించిన కోహ్లీ.. తాను మాత్రం స్వేచ్ఛగా ఆడాలని నిర్ణయించుకున్నట్టు చెప్పాడు.'ఇప్పుడు ఆట పరంగా ఏం మారిందంటే.. నేను స్వేచ్ఛగా ఆడాలనుకుంటున్నా. నాపై అభిమానులు పెట్టుకున్న అంచనాల గురించి ఇక ఆందోళన చెందను. చాలా ఏళ్లుగా జట్టులో నా పాత్ర ఏంటో నాకు తెలుసు. మిడిలార్డర్‌కు స్థిరత్వం తీసుకురావడాన్ని కొనసాగిస్తాను. ఆటలో వైవిధ్యం చూపేందుకు నేను కృషి చేస్తా. అప్పుడు మనకు 30- 40 పరుగులు వస్తాయి. అలాఅని రిస్క్ తీసుకోను. ఇన్నింగ్స్ మధ్యలో అవసరాన్ని బట్టి దూకుడు.. సంయమనం పాటించడం ముఖ్యమని నాకు తెలుసు. ఇటీవల వన్డేల్లో ఆట చాలా మారిపోయింది. చాలా జట్లు 340 నుంచి 350 రన్స్ కొడుతున్నాయి.అలాంటప్పుడు మనం కూడా 350 నుంచి 360 కొట్టాలి. నేను క్రీజులో ఉండి రిస్క్ తీసుకుంటే భారత జట్ట అలవోకగా 360కి పైగా స్కోర్ చేస్తుంది. మనసును ప్రశాంతంగా ఉంచుకోవడం వల్లనే ఇటీవల స్వేచ్ఛగా ఆడుతున్నా' అని విరాట్ వెల్లడించాడు. వచ్చే ఏడాది దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వే వేదికగా వరల్డ్‌కప్ జరుగనుంది. అక్టోబర్ 4వ తేదీ నుంచి నవంబర్ 21 వరకు ఈ ఐసీసీ మెగా ఈవెంట్ అభిమానులను ఉర్రూతలూగించనుంది.

# వృద్ధాశ్రమంలో భారత దిగ్గజం..

భారత మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ ఆరోగ్యంపై తాజా అప్డేట్ వచ్చింది. కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధ పడుతున్న కాంబ్లీ.. ఇప్పుడు వృద్ధాశ్రమంలో కనిపించాడు. ఓల్డేజ్ హోంలో తాను చికిత్స తీసుకుంటున్నానని వీడియో ద్వారా అతడు అభిమానులకు తెలియజేశాడు. అయితే.. కాంబ్లీ మాట్లాడేందుకు తీవ్రంగా ఇబ్బంది పడడం అందర్నీ కలవరపెడుతోంది. ఆ వీడియో చూసినవాళ్లంతా "అయ్యో.. లెజెండరీ ఆటగాడికి ఎంత కష్టమొచ్చింది" అని ఆందోళన చెందుతున్నారు.
టీమిండియా ఒకప్పటి క్రికెటర్ వినోద్ కాంబ్లీ మరోసారి వైరలవుతున్నాడు. ఇప్పటివరకూ అనారోగ్యంతో బాధ పడుతూ మీడియాలో కనిపించిన అతడు ఈసారి వృద్ధాశ్రమంలో చేరాడు. కొన్ని సంవత్సరాలుగా ఆరోగ్య సమస్యలతో సతమతం అవుతున్న కాంబ్లీ ఈసారి సరిగ్గా మాట్లాడలేని స్థితిలో ఉన్నాడు. ఓల్డేజ్ హోంలో చికిత్స తీసుకుంటున్నట్టు వీడియో పెట్టిన అతడు.. అందులో తడబడడం చూసిన అభిమానులు 'అయ్యో ఏమైంది' అని గాబరా పడుతున్నారు.
'నేను ప్రస్తుతం వృద్ధాశ్రమంలో ఉన్నా. ఇక్కడ చికిత్స తీసుకుంటున్నా. ఇక్కడ వసతులు బాగున్నాయి. ఇక్కడ ఉంటున్నా సరే నేను ఇంటికి దూరంగా ఉన్నట్టు అనిపించడం లేదు. ఇక్కడున్న వాళ్ల నుంచి ఎంతో ప్రేమ, గౌరవం నాకు





లభిస్తోంది' అని కాంబ్లీ వీడియో పెట్టాడు.

2013లో ఆంజియోప్లాస్టీ

భారత క్రికెట్‌లో గొప్ప ఆటగాళ్లలో ఒకడైన వినోద్ కాంబ్లీ 2013లో గుండెలో బ్లాకేజ్ కారణంగా ఆంజియోప్లాస్టీ చేయించుకున్నాడు. ఆ తర్వాత అంతా బాగానే ఉన్నా మళ్లీ అతడు అనారోగ్యానికి గురయ్యాడు. కొన్ని రోజుల క్రితం మెదడులో రక్తం గడ్డకట్టడంతో ఈ వెటరన్ స్ట్రోక్ ముప్పును ఎదుర్కొంటున్నాడు. క్లాట్ తీవ్రత కారణంగా అతడు కొద్దికొద్దిగా జ్ఞాపకశక్తిని కోల్పోతున్నాడు. తాజా వీడియోలో మాటల్లో తడబాటు అతడి ఆరోగ్యం మరింత దెబ్బతినడాన్ని సూచిస్తుంది. చిన్నప్పుడు సచిన్ టెండూల్కర్‌తో కలిసి క్రికెట్ ఆడిన కాంబ్లీ.. పెద్దయ్యాక భారత్ తరఫున అదరగొట్టాడు. మొత్తంగా 17 టెస్టుల్లో 1,084 పరుగులు.. 104 వన్డేల్లో 2,477 రన్స్ సాధించాడు.







# పనామాతో పోటాపోటీ..

## ఫ్రెండ్లీ మ్యాచ్‌లో ఆకట్టుకున్న భారత్..!

చరిత్రాత్మక ఫ్రెండ్లీ మ్యాచ్‌లో భారత ఫుట్‌బాల్ జట్టు గొప్పగా ఆడింది. ప్రపంచ స్థాయి ఆటగాళ్లతో నిండిన పనామాను సమర్ధంగా నిలువరించింది. బెంగళూరులో స్థానిక కంఠీరవం స్టేడియంలో అభిమానుల సందడి నడుమ మ్యాచ్‌ను డ్రాగా ముగించింది టీమిండియా. రియాన్ విలియమ్స్(=ఖుఅ ఔఆశ్రీశ్రీఖుఎం) ఏకైక గోల్ చేయగా.. ఆపై మెన్ ఇన్ బ్లూ పట్టుదలతో ఆడింది. ఉత్కంఠ రేపిన మ్యాచ్‌లో పనామా ఫార్వర్డ్స్‌ను అడ్డుకొని, వారి గోల్ ప్రయత్నాలను తిప్పికొట్టి 1-1తో డ్రా చేసుకుంది.

బెంగళూరులో జరిగిన ఫ్రెండ్లీ మ్యాచ్‌లో భారత జట్టు ఓడినా ఆకట్టుకుంది. ఈమధ్యే ఫిఫా వరల్డ్‌కప్ ఆడిన 44వ ర్యాంకర్ పనామాతో తలపడిన టీమిండియా(138వ ర్యాంక్) బలమైన డిఫెన్స్‌తో మ్యాచ్‌ను డ్రా చేసుకుంది.

కంఠీరవం స్టేడియంలో ఆద్యంతం నువ్వానేనా అన్నట్టు సాగిన మ్యాచ్‌లో రియాన్ విలియమ్స్ భారత్‌కు తొలి గోల్ అందించాడు. ఆరంభంలో బంతి పనామా ఆధీనంలోనే ఉండడంతో టీమిండియా గోల్ ప్రయత్నాలు ఫలించలేదు. చివరకు 41వ నిమిషంలో ప్రత్యర్థి గోల్ కీపర్‌ను బోల్తా కొట్టించిన రియాన్ బంతిని గోల్ పోస్ట్‌లోకి పంపగా ఆధిక్యంలోకి వెళ్లింది మెన్ ఇన్ బ్లూ.

కానీ, బెంచ్‌పై నుంచి మైదానంలోకి వచ్చీ రాగానే జేవియర్ వాలెన్సియా గోల్ కొట్టాడు. దూరం నుంచి అతడు కిక్ చేసిన బంతి బాక్స్ అవతలకు పడేలా అనిపించినా.. చివరకు నెట్‌లోకి దూసుకెళ్లింది.

దాంతో, ఇరుజట్ల స్కోర్లు సమం అయ్యాయి. డిఫెన్స్, ఆటాకింగ్ పరంగా అద్భుత ప్రదర్శన చేసిన టీమిండియా 1-1తో మ్యాచ్‌ను డ్రాగా ముగించింది. తదుపరి ఫ్రెండ్లీ మ్యాచుల్లో గుర్‌ప్రీత్ సారథ్యంలోని భారత్ అక్టోబర్ 3న బ్రెజిల్‌ను ఢీకొట్టనుంది

## ప్రశాంతంగా ముగిసిన నిమజ్జనాలు..

### పోలీసులతో కలిసి సజ్జనార్ డాన్స్..



హైదరాబాద్, సెప్టెంబర్ 26: హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జన మహోత్సవం విజయవంతంగా పూర్తయింది. ఈ నేపథ్యంలో సెక్రటేరియట్ వద్ద పోలీసులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులతో కలిసి హైదరాబాద్ సీపీ సజ్జనార్ డీజే పాటలకు డాన్స్ చేయడం విశేషం. ఈ వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.నగరంలో నిమజ్జనం సందర్భంగా ఉన్నతాధికారుల నుంచి కానిస్టేబుల్ ఉద్యోగి వరకూ పోలీసులందరూ రేయింబవళ్లు బందోబస్తు చేపట్టారు. వారి నిబద్ధతతో గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ ఆనందంలో పోలీసులు సెక్రటేరియట్ వద్ద డీజే పాటలకు డాన్స్ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సీపీ సజ్జనార్ కూడా సిబ్బందితో కలిసి డాన్స్ చేశారు. ఆయనతో పాటు ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్, అడిషనల్ జాయింట్ సీపీ తప్సీర్ ఇక్బాల్, హైదరాబాద్‌కు చెందిన వివిధ జోన్ డీసీపీలు కూడా డాన్స్ వేశారు. ఉన్నతాధికారులు తమతో కలిసి డాన్స్ చేయడంతో పోలీసు సిబ్బంది మరింత ఉత్సాహంతో సంబరాలు జరుపుకొన్నారు. ప్రస్తుతం పోలీసుల డాన్స్‌కు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

## తృణమూల్ నేత కుణాల్ ఘోష్ కారుపై కోడిగుడ్లతో దాడి




కోల్‌కతా, సెప్టెంబర్ 26: పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లా శీరాంపూర్‌లో ఉద్రిక్తత నెలకొంది. మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వర్గానికి చెందిన తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఎమ్మెల్యే కుణాల్ ఘోష్ వాహనంపై గుర్తుతెలియని వ్యక్తులు కోడిగుడ్లు, రాళ్లతో దాడికి పాల్పడ్డారు. శీరాంపూర్‌లో మమతా బెనర్జీ నిర్వహించాల్సిన బహిరంగ సభకు వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.కుణాల్ ఘోష్ వాహనాన్ని చుట్టుముట్టిన గుంపు 'కుణాల్ ఘోష్ గో బ్యాక్' అంటూ నినాదాలు చేశారు. ఆందోళనకారులు కోడిగుడ్లు, రాళ్లు రువ్వడంతో ఆయన ప్రయాణిస్తున్న కారు వెనుక అద్దం పూర్తిగా ధ్వంసమైంది.ఈ ఆకస్మిక దాడి, భద్రతా లోపం కారణంగా ఘోష్ తన శీరాంపూర్ పర్యటనను రద్దు చేసుకుని తిరిగి కోల్‌కతాకు పయనమయ్యారు.

రాష్ట్రంలో 'జంగల్ రాజ్' నడుస్తోందని ఘోష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దాడి జరిగిన సమయంలో అక్కడ ఒక్క పోలీసు కూడా లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై లాల్ బజార్ లేదా భవానీ భవన్‌లోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు.

ఈ దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ సీఎం మమతా బెనర్జీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) పై విమర్శలు గుప్పించారు. 'బెంగాల్‌లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ అల్లర్లు సృష్టించవద్దు' అని ఆమె హెచ్చరించారు. ఈ ఘటనలో కుణాల్ ఘోష్‌కు గాయాలయ్యాయని, దాడి జరిగిన స్థలానికి తాను స్వయంగా వెళ్లి పరిస్థితిని పరిశీలిస్తానని చెప్పారు. టీఎంసీ నాయకులు, కార్యకర్తలను బీజేపీ శ్రేణులు లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతున్నాయని ఆమె ఆరోపించారు.

## నాగాలాండ్‌లో కల్తీ మద్యం కల్లోలం..

### 19 మంది దుర్మరణం

పూర్తి మద్యపాన నిషేధం అమల్లో ఉన్న నేల అది. మూడు దశాబ్దాలుగా చుక్క మద్యం దొరకకూడదన్న చట్టం కాగితాల్లో భద్రంగానే ఉంది. కానీ, తెరవెనుక సాగుతున్న చీకటి దందా ఉన్నట్టుండి విషం చిమ్మింది. ఏకంగా 19 నిండు ప్రాణాలను బలిగొన్న ఈ కల్తీ కాటు వెనుక అసలు సూత్రధారులు ఎవరు? కట్టుదిట్టమైన ఆంక్షలున్న చోట వేలకొద్దీ సీసాల మృత్యువు ఎలా ప్రవహించింది?

కకావికలమైన కుటుంబాలు : ఈశాన్య రాష్ట్రమైన నాగాలాండ్‌లో కల్తీ మద్యం తీవ్ర విషాదం నింపింది. గడిచిన 48 గంటల్లోనే మోకోక్‌చుంగ్ జిల్లాలో 8 మంది, ట్యూన్‌సాంగ్ జిల్లాలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. విషపు మద్యం తాగిన బాధితుల్లో తీవ్ర కడుపునొప్పి, కంటిచూపు మందగించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తి క్షణాల్లోనే కుప్పకూలిపోయారు.రంగంలోకి 'అదనపు ఎస్పీ ఐ.బుంగ్‌లాంగ్ చాంగ్ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. కల్తీ సరుకు ఎక్కడి నుంచి వచ్చిందన్న మూలాలను గుర్తించేందుకు తీవ్రంగా గాలిస్తున్నారు. స్వాధీనం చేసుకున్న మద్యం, విస్రా నమూనాలను ఫోరెన్సిక్ పరీక్షల కోసం గువాహటికి పంపారు. ప్రాథమిక నివేదికల ప్రకారం మద్యం తయారీలో మిథనాల్ కలిసినట్లు అనుమానిస్తున్నారు.

## 'మళ్లా రావాలి సార్ మీరే కేసీఆర్' పాట విడుదల..

రాయపోల్, సెప్టెంబర్ 26: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనను ప్రజలంతా మళ్లీ కోరుకుంటున్న వేళ 'మళ్లా రావాలి సార్ మీరే కేసీఆర్' పూర్తి పాటను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విడుదల చేశారు. శనివారం సిద్దిపేటలోని తన క్యాంపు కార్యాలయంలో హరీశ్ రావు ఈ పాటను ఆవిష్కరించారు. జొన్నోజి క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందించిన ఈ పాటను జొన్నోజి నాగులు రాశారు.'మళ్లా రావాలి సార్ మీరే కేసీఆర్' అనే పాటను విడుదల చేసిన సందర్భంగా తన్నీరు హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం, రాష్ట్ర అభివృద్ధిలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పోషించిన పాత్రను గుర్తుచేసే విధంగా ఈ పాటను రూపొందించడం అభినందనీయమని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తెలంగాణ ప్రజలు పాటను ఆదరించాలని ఆయన కోరారు. పాటను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర రాజకీయ పరిణామాలు, ప్రజల భావోద్వేగాలను ప్రతిబింబించేలా పాటను రూపొందించిన రచయిత జొన్నోజి నాగులను హరీశ్ రావు అభినందించారు. ప్రజలకు చేరువయ్యే విధంగా పాటను రూపొందించేందుకు కృషి చేసిన జొన్నోజి క్రియేషన్స్ ప్రతినిధులను కూడా ఆయన ప్రశంసించారు. జొన్నోజి క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందించిన ఈ పాటను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. 'మళ్లా రావాలి సార్ మీరే కేసీఆర్'



పాటను జొన్నోజి క్రియేషన్స్ యూట్యూబ్ ఛానల్‌లో వీక్షించవచ్చని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాటను వీక్షించి ఆదరించాలని వారు కోరారు. పాట విడుదల కార్యక్రమంలో జొన్నోజి క్రియేషన్స్ ప్రతినిధులతో పాటు బీఆర్ఎస్ నాయకులు అయ్యగల్ల రవి, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి సొమ్ముకు ఆశపడి విద్యుత్ రంగం ప్రైవేటు పరం : మాజీ మంత్రి జగదీష్

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అటకెక్కించింది.. సాగునీరు, తాగునీరు, విద్యుత్ సరఫరాలో ఘోరంగా విఫలమయ్యారని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కేసీఆర్ తెలంగాణను చీకటి నుంచి వెలుగు కు తీసుకెళ్లారు.. సాధ్యం కాదన్న 24 గంటల విద్యుత్‌ను అన్ని రంగాలకు కొన్ని నెలల్లోనే అందించారు. 36 వేల కోట్లను ట్రాన్స్ కో పై వెచ్చించిన నేత కేసీఆర్ ..ఎక్కడ కరెంటు పోయినా ఒక చోటి నుంచి ఇంకో చోటుకు విద్యుత్ అందించే వ్యవస్థను హైదరాబాద్ లో ఏర్పాటు చేశారు..ఆనాడు కరెంటు పోతేనే వార్త అనే స్థితి ..పవర్ ఉన్నా ఇవ్వలేము అని రాష్ట్రం ఏర్పాటైన తొలినాళ్లలో అధికారులు అనే వారు.. కేసీఆర్ సీఎంగా మొదటి రివ్యూ చేసింది విద్యుత్ పైనే.. మొదటి సారి ఐఏఎస్‌కు కాకుండా విద్యుత్ సంస్థల పగ్గాలు తెలంగాణ సోయి ఉన్న ఇతరులకు అప్పగించారు.. ప్రభాకర్ రావు, రఘుమా రెడ్డి శంకర్ నారాయణ్ నియామకాలు ఈ కోవలోనే జరిగాయన్నారు

కేసీఆర్ 2014 జూన్ 2 న అధికారం చేపట్టి నవంబర్ నుంచి వ్యవసాయానికి తప్ప అన్ని రంగాలకు ఉచిత విద్యుత్ ఇచ్చారు ..అధికారులు 24 గంటల ఉచిత విద్యుత్ రైతులకు ఇవ్వలేము అన్నారు.. సరైన డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థ లేనందువల్ల ఇవ్వలేము అన్నారు..మూడేళ్ల లోనే డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థ మెరుగు పరిచి కేసీఆర్ రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చారు. 28 వేల కిలోమీటర్లు విద్యుత్ లైన్లు వేశాం.. అన్ని రకాల కేవీల సబ్ స్టేషన్ల సంఖ్యను ఎన్నో రెట్లు పెంచాం..ట్రాన్స్ కో లాభాల్లో నడుస్తోంది.. ఈ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేటు పరం చేస్తోందిఅవినీతి సొమ్ముకు ఆశపడి ప్రైవేటు పరం చేస్తున్నారు.. ప్రైవేట్‌కు ఎందుకు ఇవ్వాలి ?..పాలిచ్చే ఆవు లాంటి ట్రాన్స్‌కోను దోస్తులకివ్వాలని రేవంత్ కుట్ర చేస్తున్నారని జగదీష్ రెడ్డి ఆరోపించారు.. దేశంలో విద్యుత్ పంపిణీని ఎక్కడ ప్రైవేటు చేసినా ఫలితాలు రాలేదు.. ఒడిశా ,ఢిల్లీ ,ముంబై లో ప్రైవేటు పరం చేస్తే ఫెయిల్ అయ్యారు.. అక్కడ నల్లా బిల్లు కట్టకపోతే కరెంట్ కట్ చేస్తున్నారు .. కరెంటును ప్రైవేటు పరం చేస్తే ప్రజల ఊపిరి ఆగిపోతుంది. తక్కువ ధరకు దోస్తులకు కట్టబెట్టడం ఈ ప్రైవేటు పరం వెనక ఉన్న మతలబు.. కేసీఆర్ మీద ఎంత ఒత్తిడి ఉన్నా ఆనాడు విద్యుత్ రంగాన్ని ప్రైవేటుకు ఇవ్వలేదు. పవర్ జెనరేషన్ కాంట్రాక్టులను నాడు భేల్ కు ,జెన్ కోకు ఇచ్చారు. ట్రాన్స్ కో లక్షల కోట్ల ఆస్తులను కారు చౌకగా అమ్మేయాలలని రేవంత్ చూస్తున్నారన్నారు.

## సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా డిమాండ్..

### ఢిల్లీలో ఈసీఐ వద్ద భద్రత పెంపు

సీఈసీ జ్ఞానేష్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలంటూ దేశవ్యాప్తంగా డిమాండ్ పెరుగుతున్న సంగతి తెలిసిందే. ఆందోళనలు జరుగుతున్న దృష్ట్యా ఢిల్లీలోని ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం వద్ద ప్రభుత్వం భద్రత పెంచింది ప్రభుత్వం. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ సహా వివిధ అంశాలలో ఈసీఐ సభ్యుల మధ్య విభేధాలు తలెత్తిన సంగతి తెలిసిందే. సర్ ద్వారా బీజేపీకి అనుకూలంగా సీఈసీ జ్ఞానేష్ కుమార్ వ్యవహరించారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నారు.ఈ నేపథ్యంలో జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని కాంగ్రెస్, టీఎంసీ, ఎస్పీ సహా ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు ఇప్పటికే దేశంలోని అనేక చోట్ల ప్రతిపక్షాల ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎదుట కాంగ్రెస్ ఎమ్మెల్యేలు జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేశారు. అతడు తన పదవికి రాజీనామా చేయాలని, అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. మధ్యప్రదేశ్, పంజాబ్, పశ్చిమ బెంగాల్‌లలో కూడా ఆందోళనలు జరుగుతున్నాయి. జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని కోరుతున్నారు. ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు ఆందోళన చేస్తున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికలతో పాటు అనేక రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ నేపథ్యంలో జ్ఞానేష్ కుమార్‌పై పార్లమెంట్‌లో అభిసంశన తీర్మానం ప్రవేశపెట్టాలని భావిస్తున్నారు. జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా కర్ణాటక కాంగ్రెస్ పోలీసులకు ఫిర్యాదు చేసి, ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.ఇదే సమయంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మరోసారి దీక్ష చేసేందుకు సీజేపీ (కాక్రోచ్



జనతా పార్టీ) సిద్ధమవుతోంది. 48 గంటల్లోగా సీఈసీ రాజీనామా చేయకపోతే ఇంకోసారి నిరసనకు దిగుతామని సీజేపీ హెచ్చరించింది. ఇలాంటి ఆందోళనల నేపథ్యంలో ఢిల్లీలోని ఎన్నికల సంఘం కార్యాలయం వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## నన్ను ఎన్‌కౌంటర్‌లో చంపేస్తారేమో.

### సోనమ్ వాంగ్‌చుక్ ఆందోళన

తనను ఎన్‌కౌంటర్‌లో చంపేస్తారేమో అని ప్రముఖ పర్యావరణవేత్త, ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ అన్నారు. లదాఖ్‌ను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని గత ఏడాది స్థానికులు లేహ్‌లో ఆందోళన నిర్వహించారు. గత ఏడాది సెప్టెంబర్ 24న ఈ ఆందోళన నిర్వహించగా.. ఇది హింసకు దారితీసింది. ఈ సందర్భంగా చెలరేగిన ఘర్షణలో నలుగురు మరణించారు. భద్రతా బలగాలు జరిగిన కాల్పుల్లో వారు ప్రాణాలు కోల్పోయారు.

అనంతరం పదుల సంఖ్యలో పౌరుల్ని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన జరిగి ఏడాది పూర్తైన సందర్భంగా గురువారం వాంగ్‌చుక్ మీడియాతో మాట్లాడారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటనపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలని వాంగ్‌చుక్ డిమాండ్ చేశారు. ఈ ఆందోళన సందర్భంగా హిందువులకు, బౌద్ధులకు మధ్య గొడవలు సృష్టించేందుకు, ఈ ప్రాంతంలో



హింసను ప్రేరేపించేందుకు కుట్రలు జరిగాయని సోనమ్ వాంగ్‌చుక్ ఆరోపించారు. నేను ఈ రోజు ఈ విషయం గురించి మాట్లాడిన తర్వాత నన్ను అణచివేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. గతంలో కూడా ఇలాగే చేశారు. నన్ను జైలుకు పంపారు. ఇప్పుడు మిగిలింది నన్ను ఎన్‌కౌంటర్ చేయడమే. నన్ను ఎన్‌కౌంటర్ చేయాలని నేను కూడా కోరుకుంటున్నాను. నా ఎన్‌కౌంటర్ జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. నా ఎన్‌కౌంటర్‌తో దేశం మేల్కొంటుందని భావిస్తున్నా అంటూ వాంగ్‌చుక్ అన్నారు. లదాఖ్‌లో గురువారం వందలమంది గుమిగూడారు. గత ఏడాది హింస సందర్భంగా మరణించిన వారికి నివాళి అర్పించారు. ఈ ప్రాంతంలో హింసకు కుట్ర జరిగిందని స్థానిక ఉద్యమకారులు ఆరోపిస్తున్నారు. ఎలాంటి సూచనలు లేకుండానే గత ఏడాది భద్రతా బలగాలు కాల్పులు జరిపారని వారు విమర్శిస్తున్నారు.

# రెండు రోజుల్లోనే రూ. 114 కోట్లు..




## బాక్సాఫీస్ వద్ద నాని 'ది ప్యారడైజ్' ఊచకోత!

నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వచ్చిన తాజా చిత్రం 'ది ప్యారడైజ్' (ఒష్ట్రవ ౢఖతీఖుఎఅంవ) బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. విడుదలైన తొలి రోజు నుంచే తుఫాన్ వసూళ్లతో దూసుకుపోతున్న ఈ చిత్రం, కేవలం రెండు రోజుల్లోనే రూ. 114 కోట్లకు పైగా గ్రాస్

'దసరా' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత నాని -- శ్రీకాంత్ ఓదెల కాంబోలో వచ్చిన రెండో సినిమా కావడం, దానికి తోడు సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలు తోడవడంతో థియేటర్లలో ప్రేక్షకులకు మైండ్ బ్లోయింగ్ ఎక్స్‌పీరియన్స్ లభిస్తోంది. నాని మాస్ పెర్ఫార్మెన్స్‌కు థియేటర్లు హౌస్‌ఫుల్ బోర్డులతో కళకళలాడుతున్నాయి. వారం రోజులు ముగిసేసరికే ఈ సినిమా మరిన్ని భారీ మైలురాళ్లను అధిగమిస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# తాతయ్య, నానమ్మల ప్రతిభే జేసన్‌కు వచ్చింది..

## 'సిగ్మా' వేడుకలో మెగాస్టార్ చిరంజీవి!



తమిళనాడు సీఎం, కోలీవుడ్ దళపతి విజయ్ వారసుడిగా చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్న జేసన్ సంజయ్, అందరిలాగా కెమెరా ముందుకొచ్చి హీరో కాకుండా, కెమెరా వెనుక నిలబడి మెగాఫోన్ పట్టి దర్శకుడిగా మారడం వెనుక ఉన్న అసలు రహస్యాన్ని మెగాస్టార్ చిరంజీవి ఆసక్తికరమైన రీతిలో విశ్లేషించారు.

యంగ్ హీరో సందీప్ కిషన్ కథానాయకుడిగా, జేసన్ సంజయ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'సిగ్మా' సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన చిరంజీవి, విజయ్ కుటుంబంతో తనకు ఉన్న దశాబ్దాల అనుబంధాన్ని నెమరువేసుకుంటూ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.జేసన్‌ను మొదటగా కలిసినప్పుడు 1993-95 సమయంలో మీ నాన్న విజయ్ ఎలా ఉండేవాడో అచ్చు గుద్దినట్లు నువ్వు అలాగే ఉన్నావు, మరి నటన వైపు రాకుండా దర్శకత్వాన్ని ఎందుకు ఎంచుకున్నావు? అని నేరుగా ప్రశ్నించానని, దానికి జాసన్ తనకు కథలు రాయడం, దర్శకత్వం వహించడమే ఇష్టమని బదులిచ్చారని తెలిపారు. ఈ సమాధానంతో జేసన్‌కు తండ్రి విజయ్ యాక్టింగ్ జీన్స్ కంటే కూడా, ఆయన తాతయ్య ప్రముఖ దర్శకుడు ఎస్.ఏ. చంద్రశేఖర్, నానమ్మ శోభల దర్శకత్వ, రచనా పటిమల జీన్స్ వంశపారపర్యంగా వచ్చాయని తనకు స్పష్టంగా అర్థమైందని చిరంజీవి వెల్లడించారు. తన కెరీర్‌లో నిలిచిపోయిన 'చట్టానికి కళ్ళు లేవు', 'దేవాంతకుడు' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలకు ఎస్.ఏ. చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తే, శోభ గారు ఆ కథలను అందించారని, నేడు మూడో తరం కుర్రాడైన జేసన్ సరిగ్గా వారి బాటలోనే పయనిస్తూ ఆ కళాత్మక లక్షణాలను పుణికిపుచ్చుకోవడం అభినందనీయమని కొనియాడారు.ఎస్.ఏ. చంద్రశేఖర్ కుటుంబంతో తనకు మూడు తరాల ప్రత్యేక బంధం ఉందని, ఆయన దర్శకత్వంలో తాను సినిమాలు చేయడమే కాకుండా, విజయ్ సినీ ప్రస్థానం ప్రారంభమైన తొలినాళ్లలో ఒక చిత్రం ముహూర్తపు షాట్‌కు సూపర్‌స్టార్ రజినీకాంత్‌తో కలిసి తాను క్లాప్ కొట్టానని చిరంజీవి గుర్తు చేసుకున్నారు. ఆ గొప్ప కుటుంబంపై ఉన్న అమితమైన గౌరవంతో పాటు, హీరో సందీప్ కిషన్‌పై ఉన్న అభిమానంతోనే 'సిగ్మా' చిత్ర వేడుకకు సంతోషంగా హాజరయ్యానని చెప్పారు. తాత ఎస్.ఏ. చంద్రశేఖర్ దర్శకుడిగా, తండ్రి విజయ్ అగ్ర కథానాయకుడిగా ఇండియన్ సినిమాలో తమకంటూ సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నట్లే, జేసన్ సంజయ్ కూడా తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకుని దర్శకుడిగా శిఖరాగ్ర స్థాయికి చేరుకుంటారని ఆశీర్వదించారు. అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'సిగ్మా' బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధిస్తుందని చిరంజీవి ధీమా వ్యక్తం చేశారు

## 'లవ్ అండ్ వార్'.. విక్కీ కౌశల్ ఇంటెన్స్ ఫస్ట్ లుక్ రిలీజ్!

బాలీవుడ్ స్టార్ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'లవ్ అండ్ వార్' రణ్‌బీర్ కపూర్, అలియా భట్, విక్కీ కౌశల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల షూటింగ్‌ను విజయవంతంగా పూర్తి చేసుకున్న ఈ సినిమా నుంచి తాజాగా విక్కీ కౌశల్ ఇంటెన్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు.విడుదలైన పోస్టర్‌లో విక్కీ కౌశల్ చేతిలో సిగరెట్, లైటర్‌తో ఎంతో సీరియస్‌గా, ఇంటెన్స్‌గా చూస్తున్న లుక్ సోషల్ మీడియాను ఊపేస్తోంది. నజరే మిలేంగీ, లేకిన్ హటేంగీ నహీ (చూపులు కలవొచ్చు.. కానీ పక్కకు తప్పుకోవు) అనే క్యాప్షన్‌తో ఈ పోస్టర్‌ను మేకర్స్ పంచుకున్నారు. భన్సాలీ చిత్రాల్లో ఉండే ప్రత్యేకమైన గ్రాండియర్, పాత్రల తీవ్రత ఈ లుక్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ సినిమాలో రణ్‌బీర్ కపూర్, విక్కీ కౌశల్ ఆర్మీ ఆఫీసర్లుగా నటిస్తుండగా, వారిద్దరి మధ్య అలియా భట్ పాత్రతో ముడిపడి ఉన్న ఒక బలమైన ట్రాయంగిల్ కథాంశంతో ఇది తెరకెక్కుతోందని తెలుస్తోంది. సంజయ్ లీలా భన్సాలీ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగవంతం చేసుకుంటోంది. రణ్‌బీర్, అలియా మరియు విక్కీ పాత్రల ఫస్ట్ లుక్స్ సినిమాపై ఉన్న క్రేజ్‌ను మరింత పెంచేశాయి. ఈ మోస్ట్ అవైటెడ్ విజువల్ వండర్ 2027 జనవరి 21న ప్రపంచవ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.



## గాంధీ జయంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు 'ప్రేమనే ఊరిలో'!




కన్నడ నాట సంచలన విజయం సాధించిన ప్రతిష్టాత్మక చిత్రం 'ప్రేమనే ఊరిలో' ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను మైమరిపించడానికి సిద్ధమైంది. మహారత్న ప్రొడక్షన్స్, ఎస్‌కే పిక్చర్స్ మరియు వనిల్లా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లపై ప్రముఖ నిర్మాతలు చందు శ్రీనివాస్, సురేష్ కొండేటి, మమత దేవేంద్ర ఎం సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. మనోజ్ కుమార్ అత్యంత ఆసక్తికరమైన కథ, కథనాలతో ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. శ్రీరామ్, రమిక శివు, తపస్విని పూనాచ, రంగాయణ రఘు తదితరులు ముఖ్య పాత్రల్లో నటించిన ఈ ఫీల్ గుడ్ లవ్ స్టోరీపై ఇండస్ట్రీలో మంచి అంచనాలు నెలకొన్నాయి.ఇప్పటికే సెప్టెంబర్ 25న కన్నడలో విడుదలైన ఈ చిత్రం అక్కడ బాక్సాఫీస్ వద్ద విజయం సాధించడమే కాకుండా, థియేటర్లలో హౌస్‌ఫుల్ కలెక్షన్లతో దూసుకుపోతోంది. కన్నడ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న ఈ చిత్రాన్ని గాంధీ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 2వ తేదీన ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. భారతీయ సినీ రంగాన్ని షేక్ చేసిన 'కేజీఎఫ్', 'కాంతార' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలకు డైలాగ్స్ అందించిన హనుమాన్ చౌదరి ఈ సినిమాకు బలమైన సంభాషణలు రాయడం విశేషం.

## ఇండియాలో 'అవెంజర్స్ ఎండ్‌గేమ్ ఎన్‌కోర్' కలెక్షన్ల సునామీ..





ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది అభిమానులను సంపాదించుకున్న మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన గ్లోబల్ వండర్ 'అవెంజర్స్: ఎండ్‌గేమ్'. ఈ చిత్రం తాజాగా 'ఎండ్‌గేమ్ ఎన్‌కోర్' పేరుతో మళ్లీ థియేటర్లలోకి వచ్చి ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ వెర్షన్‌లో మేకర్స్ ప్రత్యేకంగా జోడించిన 4 నిమిషాల అదనపు ఎక్స్‌క్లూజివ్ సీన్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఆ కొత్త సన్నివేశాలను పెద్ద తెరపై వీక్షించేందుకు అభిమానులు భారీగా థియేటర్లకు తరలివస్తున్నారు.దేశవ్యాప్తంగా దాదాపు 3600 స్క్రీన్‌లలో శుక్రవారం గ్రాండ్‌గా రీ-రిలీజ్ అయిన ఈ సినిమా తొలిరోజే రూ. 7.25 కోట్ల నెట్ వసూళ్లను సాధించి ట్రేడ్ వర్గాలను సైతం విస్తుపోయేలా చేసింది. ఇప్పటివరకు మన దేశంలో రీ-రిలీజ్ ద్వారా మొదటి రోజు అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కించిన 'బాహుబలి ది ఎపిక్' (రూ. 5 కోట్లు) పేరిట రికార్డు ఉండేది. ఇప్పుడు 'ఎండ్‌గేమ్ ఎన్‌కోర్' ఆ రికార్డును సునాయాసంగా తుడిచిపెట్టేసి నంబర్ వన్ స్థానాన్ని కైవసం చేసుకుంది.థియేటర్లలో కనిపిస్తున్న ఈ రెస్పాన్స్ చూస్తుంటే, రాబోయే మార్వెల్ చిత్రం 'అవెంజర్స్: డూమ్స్‌డే' కోసం ఇండియన్ ఆడియన్స్ ఎంతటి ఆత్రుతతో ఎదురుచూస్తున్నారో స్పష్టమవుతోంది. రూసో బ్రదర్స్ తెరకెక్కిస్తున్న ఆ క్రేజీ ప్రాజెక్ట్‌లో ఇన్నాళ్లూ హీరోగా మెప్పించిన రాబర్ట్ డౌనీ జూనియర్, ఈసారి డాక్టర్ డూమ్‌గా నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో అలరించబోతున్నారు. ఈ నేపథ్యంలో వచ్చిన 'ఎండ్‌గేమ్ ఎన్‌కోర్' రీ-రిలీజ్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టిస్తూ రాబోయే 'డూమ్స్‌డే' మూవీకి గట్టి పునాది వేసిందనే చెప్పాలి.



## కేసీఆర్ పాత్ర చేయాలి అంటే నాకు చాలా భయమేసింది :

సక్సెస్ ఈవెంట్‌లో ప్రియదర్శి తాను పోషించిన శంకరన్న పాత్ర గురించి ఆసక్తికర విషయాలు చెప్పాడు. ఒక నటుడిగా నన్ను నేను ఆవిష్కరించుకోవాలని నాకు పొట్టు పొట్టు ఆకలి ఉంది. అప్పుడొక షేర్ ఫోన్ చేసిండు. ఫోన్ చేసి శంకరన్న పిలుస్తుండు రా అంటే.. మా దొర మా షేర్ శ్రీకాంత్ ఫోన్ చేసి కేసీఆర్ పాత్ర చేయాలి అంటే నాకు చాలా భయమేసింది.. కానీ భయమేసినప్పుడే కదా చాలెంజ్ విలువ ఏంటో తెలిసేది. అప్పుడే కాదనకుండా శంకరన్న పాత్ర తీసుకోవడం జరిగింది. శంకరన్న వేసుకునే బట్టలు ఎక్కడ దొరుకుతాయో వెతికి మరీ పోయి అబిడ్స్‌లో కొన్నడు. ఆ బట్టలు ఎట్లుండాలే.. ఏం చేయాలే.. చెప్పులు ఎట్లా వేసుకుంటడు. ఆ వాచ్ ఎట్లా పెట్టుకోవాలి. తర్వాత మా మేకప్ టీం.. ప్రోస్తటిక్ టీం చాలా మంది శంకరన్నను తయారు చేసిండు.